


# సిద్ధపరచిన

*యేసయ్య ఉన్నతమైన నామమునకు మహిమ కలుగును గాక!*

**మూలవాక్యం:** ఏవి సిద్ధపరచెను : **1 కొరింథీ 2:9** ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు **ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు.** అని వ్రాయబడియున్నది.

**దేవుడు మిమ్మల్ని ప్రేమించారు. మీ కోసం ఆయన అన్ని సిద్ధపరిచారు. అవి కంటికి కనబడవు. చెవికి వినబడవు. మనుష్య హృదయానికి గోచరము కావు. మీరు ఆయనను నమ్మి, ఆయన పైన ఆధారపడి పరిశుద్ధ జీవితం కొనసాగిస్తే మీ కోసం ఏర్పాటు చేసినవి మీ వెనుక పరిగెత్తుకుంటూ వస్తాయి. వచ్చి మీ ఎదురుగా సిద్ధంగా ఉంటాయి.**

1. సిద్ధపరచిన చోటు :

**నిర్గమ 23:20** ఇదిగో త్రోవలో నిన్ను కాపాడి **నేను సిద్ధపరచిన చోటుకు** నిన్ను రప్పించుటకు ఒక దూతను నీకు ముందుగా పంపుచున్నాను.

2. సిద్ధపరచిన మార్గము :

**మత్తయి 11:10** ఇదిగో నేను నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను **అతడు నీ ముందర నీ మార్గమును సిద్ధపరచును.**

3. సిద్ధపరచిన త్రోవ :

**యెషయా 62:10** గుమ్మముల ద్వారా రండి రండి జనమునకు **త్రోవ సిద్ధపరచుడి** రాజమార్గమును చక్కపరచుడి చక్కపరచుడి రాళ్లను ఏరి పారవేయుడి జనములు చూచునట్లు ధ్వజమెత్తుడి.

4. సిద్ధపరచిన స్థలము:

**యోహాను 14:2** నా తండ్రి యింట అనేక నివాసములు కలవు లేని యెడల మీతో చెప్పుదును; **మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను.**

5. సిద్ధపరచిన బలి :

**జెఫన్యా 1:7** ప్రభువైన యెహోవా దినము సమీపమాయెను, **ఆయన బలి యొకటి సిద్ధపరచియున్నాడు,** తాను పిలిచిన వారిని ఆయన ప్రతిష్ఠించియున్నాడు యెహోవా సన్నిధిని మౌనముగా నుండుడి.

6. సిద్ధపరచిన భోజనం :

**కీర్తన 23:5** నా శత్రువుల యెదుట **నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు.** నూనెతో నా తల అంటియున్నావు నా గిన్నె నిండి పొర్లుచున్నది.




**7. సిద్ధపరచిన విందు :**

**మత్తయి 22:4** కాగా అతడు **ఇదిగో నా విందు సిద్ధపరచియున్నాను**; ఎద్దులును క్రొవ్విన పశువులును వధింపబడినవి; అంతయు సిద్ధ ముగా ఉన్నది; పెండ్లి విందుకు రండని పిలువబడిన వారితో చెప్పుడని వేరే దాసులను పంపెను. గాని

**8. సిద్ధపరచిన పస్కా :**

**మత్తయి 14:16** యేసువారు వెళ్లనక్కరలేదు, **మీరే వారికి భోజనము పెట్టుడని వారితో చెప్పగా**

**9. సిద్ధపరచిన రక్షణ :**

**కీర్తన 50:23** స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచు చున్నాడు నేను వానికి **దేవుని రక్షణ కనుపరచునట్లు వాడు మార్గము సిద్ధపరచుకొనెను.**

**10. సిద్ధపరచిన కరుణా పాత్ర :**

**రోమా 9:23,24** మరియు మహిమ పొందుటకు ఆయన ముందుగా **సిద్ధపరచిన కరుణాపాత్ర** ఘటములయెడల, అనగా యూదులలోనుండి మాత్రము కాక, అన్యజనములలో నుండియు ఆయన పిలిచిన మనయెడల, తన మహిమై శ్వర్యము కనుపరచవలెననియున్న నేమి?

**11. సిద్ధపరచిన సత్ క్రియలు :**

**ఎఫెసి 2:10** మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని **దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై,** మనము క్రీస్తుయేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము.

**12. సిద్ధపరచిన ఓడ :**

**1 పేతురు 3:19,20** దేవుని దీర్ఘశాంతము ఇంక కని పెట్టుచుండినప్పుడు పూర్వము **నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా,** అవిధేయులైనవారియొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మలయొద్దకు, ఆయన ఆత్మరూపి గానే వెళ్లి వారికి ప్రకటించెనుఆ ఓడలో కొందరు ., అనగా ఎనిమిది మంది నీటిద్వారా రక్షణపొందిరి.

**13. సిద్ధపరచిన పట్టణము :**

**హెబ్రీ 11:16** అయితే వారు మరి శ్రేష్ఠమైన దేశమును, అనగా పరలోకసంబంధమైన దేశమును కోరుచున్నారుఅందుచేత తాను వారి దేవుడనని అనిపించుకొనుటకు దేవుడు వారినిగూర్చి సిగ్గుపడ .డు; **ఏలయనగా ఆయన వారి కొరకు ఒక పట్టణము సిద్ధపరచియున్నాడు.**




**14. సిద్ధపరచుకున్న భార్య :**

**ప్రకటన 19:7** ఆయనను స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, **ఆయన భార్య తన్ను తాను సిద్ధపరచుకొనియున్నది;** గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని.

**15. సిద్ధపరచబడిన జీతం :**

**ప్రకటన 22:12** ఇదిగో త్వరగా వచ్చుచున్నాను వానివాని క్రియచొప్పున **ప్రతివాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది.**

**16. సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములు :**

**లూకా 24:1** ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు)**తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను** తీసికొని సమాధి యొద్దకు వచ్చి

**అతడు చావునకు సిద్ధపడియుండెను: ఫిలిప్పీ 2:27** నిజముగా **అతడు రోగియై చావునకు సిద్ధమై యుండెను.** గాని దేవుడతనిని కనికరించెను; అతని మాత్రమే గాక నాకు దుఃఖము మీద దుఃఖము కలుగకుండుటకై నన్నును కనికరించెను.

**లూకా 12:16- 21** మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను ఒక ధనవంతుని భూమి సమృద్ధిగా పండెను. అప్పుడతడు నా పంట సమకూర్చుకొనుటకు నాకు స్థలము చాలదు గనుక నేనేమి చేతునని తనలో తానాలోచించుకొని నేనీలాగు చేతును ; నా కొట్లు విప్పి , వాటికంటె గొప్పవాటిని కట్టించి , అందులో నా ధాన్యమంతటిని, నా ఆస్తిని సమకూర్చుకొని నా ప్రాణముతో ప్రాణమా, అనేక సంవత్సరములకు, విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది ; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందునను కొనెను. అయితే దేవుడు వెఱ్ఱివాడా, యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు ; నీవు సిద్ధపరచినవి ఎవని వగునని ఆతనితో చెప్పెను. దేవుని యెడల ధనవంతుడు కాక తన కొరకే సమకూర్చుకొను వాడు ఆలాగుననే యుండునని చెప్పెను.

**ధనవంతుడొకడు విస్తారమైన ఆస్తి సమకూర్చుకొని, ధాన్యమంతటిని గొప్ప కొట్లు కట్టించి, దాచి, తన ప్రాణముతో తిను, త్రాగు, సుఖించుమని చెప్పాడు. ఆ రాత్రి దేవుడు – వెర్రివాడా, ఈ రాత్రి నీ ప్రాణమనడుగుచున్నారు. నీవు సిద్ధపరచినవి ఎవనివి అగును అని ప్రశ్నించారు? సంతోషించాలనుకున్న ఆ ధనవంతుడు, లాజరు ఉపమానంలోని ధనవంతుడు ఎవరో కాదు, నీవే. తినడమే ప్రీతి. ఉపవాసం అయిష్టం. అందుకే నరకం. క్రీస్తు తన శిష్యులను గెత్సెమనే తోటలో ఒక్క గడియయైనను నాతో మేల్కొని యుండలేరా? అన్నారు. ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనము.** మార్కు 14:38 **(మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగానుండి ప్రార్థన చేయుడి; ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పి)** ఇలాంటి బలహీనతలు నీకుంటే ఆయనను అడుగు




ఆయన క్షమించుటకు సిద్ధమైన దేవుడు **(కీర్తన 86:5 ప్రభువా, నీవు దయాళుడవు క్షమించుటకు సిద్ధమైన మనస్సు గలవాడవు నీకు మొఱ్ఱపెట్టు వారందరి యెడల కృపాతిశయము గల వాడవు.)** [నెహెమ్యా 9:17 **వారు విధేయులగుటకు మనస్సు లేనివారై తమ మధ్య నీవు చేసిన అద్భుతములను జ్ఞాపకము చేసికొనక తమ మనస్సును కఠినపరచుకొని, తాముండి వచ్చిన దాస్యపు దేశమునకు తిరిగి వెళ్లుటకు ఒక అధికారిని కోరుకొని నీ మీద తిరుగుబాటు చేసిరి. అయితే నీవు క్షమించుటకు సిద్ధమైన దేవుడవును , దయావాత్సల్యతలు గలవాడవును, దీర్ఘశాంతమును బహు కృపయు గలవాడవునై యుండి వారిని విసర్జింపలేదు]**

ప్రభువు ఒక్క రోజు తమతో శారీరకంగా లేక భౌతికంగా లేరనుకున్న శిష్యులు బ్రతుకుదెరువు కోసం వలలు చేత పట్టుకొని సముద్రంలో రాత్రంతా ప్రయాసపడ్డారు. ప్రభువు ప్రత్యక్షమై పిల్లలారా ! తినుటకు మీ దగ్గర ఏముంది అనడగితే రాత్రంతా ప్రయాసపడ్డాం ఏమి దొరకలేదు అన్నారు. కుడివైపున వల వేయమని ప్రభువు చెప్పారు. విస్తారమైన చేపలు దొరికాయి. తీరా ఒడ్డుకు వచ్చి చూస్తే నిప్పులపైన fresh రొట్టెలు, చేపలున్నాయి. సిద్ధపరచినవి చూడగలిగే స్థితి ఆనాడు శిష్యులకు, ఈనాడు మనకు లేదు. అందుకే రాత్రంతా శ్రమ పడ్డారు.

**లూకా 5:1-11** వరకు చూస్తే ఇలాంటి సందర్భాన్నే మనం గమనించగలం. పాతనిబంధన కాలంలో ఇగుప్తు నుండి కానాను ప్రయాణంలో ఏది తక్కువ కాలేదు. క్రొత్త నిబంధన కాలంలో శిష్యులకు ఏది తక్కువ కాలేదు. మనకు కూడా ఏది తక్కువ కాదు. దేవుడు మన కోసం దాచి ఉంచినవి మనం చూడగలిగిన నాడే మనం క్షయమైన వాటి కోసం ప్రయాసపడటం మానేస్తాం. అక్షయమైన వాటి కోసం ఆశతో ప్రయాసపడగలం.

లెంట్ కాలంలో మీ మందిరములో ఎంత మంది ఉన్న దేనికి కొరత రాదు. దేవుడు మన కోసం సమృద్ధిసే ఉంచారు. సమస్తం సిద్ధం చేసి మరీ ఉంచారు.

అలా చూసి పొందుకునే కృప దేవుడు మనకు దయచేయును గాక! ఆ సిద్ధపాటుకై ఈ లెంట్ దినములను వాడుకుందాం. దేవుడు మిమ్ములను దీవించును గాక! ఆమేన్...! ఆమేన్...! ఆమేన్...!